# తాగునీటి సమస్య పరిష్కారం , ముమ్మరంగా అభివృద్ధి పనులు

## సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కు అభినందన



**తల్లాడ (తెలంగాణ వాణి)** తల్లాడ గ్రామపంచాయతీలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి ) ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం సర్పంచ్ పదవి స్వీకరించినప్పటి నుండి తల్లాడ గ్రామపంచాయతీలోని సమస్యలను స్వయంగా పర్యవేక్షిస్తూ అభివృద్ధి పనులు చేస్తూ, గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా, బోర్ల మరమ్మతులు, డ్రైనేజీలలో పూడిక తీయించడం, తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్లో, కూడిక పోయిన పైపులను తొలగించడం, కొత్త పైపుల ఏర్పాటుకు చొరవ చూపడం, యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు, గ్రామ ప్రజలు తనకు ఓటు వేసినందుకు తన వంతు గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు, ఆయనకు వెన్నుదన్నుగా ఉంటూ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, అభివృద్ధి పనులలో దూసుకుపోతున్నారు,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు, సర్పంచ్ కార్యాచరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, సురేందర్ రెడ్డి, వేలాద్రి, చాంద్, గ్రామ పంచాయత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విజ్ఞానానికి వారధి..

# హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ !

### దశ వసంతంలోకి అడుగుపెట్టిన కళాశాల

### ఘనంగా 'డీకేడీఎల్' టెక్నో ఫెస్ట్ వేడుకలు

**సిద్దిపేట/హుస్నాబాద్ (తెలంగాణ వాణి స్టేట్ కోఆర్డినేటర్)**




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రగతి పథంలో మరో మైలురాయిని అధిగమించింది. సివిల్ మరియు ఈఈఈ విభాగాలు విజయవంతంగా తొమ్మిది సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో 'డీకేడీఎల్' సెలబ్రేషన్స్ అట్టహాసంగా జరిగాయి. 'టెక్నిర్వాహణ' మరియు 'గ్రిడ్ స్టోమ్' వంటి వినూత్న శీర్షికలతో నిర్వహించిన ఈ సాంకేతిక సంబరాలు విద్యార్థుల్లోని సృజనాత్మకతకు అద్దం పట్టాయి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పంచదార శ్రీదేవి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ వేడుకలకు సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ గోవర్ధన్, ప్రముఖ విద్యావేత్త




మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అతిథులు విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. సాంకేతిక రంగం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోందని, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనిస్తూ సరికొత్త సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. గత తొమ్మిదేళ్లుగా ఈ కళాశాల ఎంతోమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా మరియు నైపుణ్యం కలిగిన ఉద్యోగులుగా తీర్చిదిద్ది, వారి జీవితాలకు బాటలు వేయడం హర్షణీయమని అతిథులు కొనియాడారు.విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సంబరాల్లో భాగంగా నిర్వహించిన వివిధ సాంకేతిక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ




అలరించాయి. ఈ భారీ కార్యక్రమానికి కోఆర్డినేటర్‌గా టి. శ్రీను బాధ్యతలు నిర్వహించగా, డిపార్ట్మెంట్ హెచ్ఓడీలు ఏ. ఇందు, బి. గీతారాణి, ఓఎస్ వెంకటేశం పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపన్యాసకులు మహ్మద్ వహీద్, నర్రా అర్జునయ్య, మహేష్ కుమార్, రాధిక, జక్కోజు రవికిరణ్, చీకటి సతీష్,రాజు,ప్రవీణ్ తదితరులు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అలాగే నాన్ టీచింగ్ స్టాఫ్ మామునూరి రమాదేవి,బేతి రమాదేవి, బానోతు రాజేందర్, మిట్టపల్లి రమణ మరియు ఆఫీస్ సబార్డినేట్స్ అజ్మీరా విజయ, వున్న వంశీ,గుడెల్లి సుమన్, సాయి, విష్ణు,నరేష్,తిరుపతి, భాస్కర్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# భారత క్రికెట్ జట్టులో యూనివర్సల్ విద్యార్థులు



**తల్లాడ, ఏప్రిల్ 9 (తెలంగాణ వాణి)** మే నెలలో శ్రీలంకలో జరగబోయే అండర్ 14 టెన్నిస్ బాల్ క్రికెట్ ద్వైపాక్షి సిరీస్ కు యూనివర్సల్ విద్యాలయ 8వ తరగతి విద్యార్థులు చెరుకూరి నాగసాయి శశిధర్, అనుమల జ్ఞానేశ్వర్ లు ఎంపికయ్యారు. ఇటీవల బెంగళూరు,హైదరాబాదులో జరిగినటువంటి జాతీయ స్థాయి టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి భారత జట్టులో స్థానం సంపాదించారు. వారు ప్రతిభ గుర్తించిన టెన్నిస్ బాల్ జాతీయస్థాయి క్రికెట్ అసోసియేషన్ కమిటీ బుధవారం రాత్రి 15 మంది సభ్యులతో ప్రకటించిన భారత జట్టులో చోటు కల్పించారు . అలాగే ఎనిమిదవ తరగతి చెందిన మరో విద్యార్థి ఇజ్జగాని వెంకటేశ్వరరావు . వచ్చే నెలలో జమ్మూ, కాశ్మీర్లో జరగబోయే ఆరో నేషనల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎంపికయ్యడం జరిగింది. ఎంపిక అయిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ టి.కే ప్రసన్, డైరెక్టర్ మరీ సోఫియ , పీఇటీ అండ్ క్రికెట్ కోచ్ కే. నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పతకాలు

# సాధించిన బాల భారతి విద్యాలయం విద్యార్థులు




**తల్లాడ , ఏప్రిల్ 9 (తెలంగాణ వాణి)** అవధూత దత్తపీఠం మైసూరు వారి నిర్వహించిన ఆన్ లైన్ భగవద్గీత కంఠస్థ పోటీలలో 8 మంది బాలభారతి విద్యాలయం విద్యార్థులు బంగారు పతకాలని సాధించారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలు 738 శ్లోకాలను ఉచ్చరణ దోషణ లేకుండా పఠించి భగవద్గీత పోటీల్లో విజేతలుగా నిలిచారు. వీరు మే 10వ తేదీన గణపతి సచ్చితానంద స్వామిజీ చేతుల మీదుగా మైసూర్ లో బంగారు పతకాలను అందుకోనున్నారు. ఈ విద్యార్థులు కే . వేదార్యన్, వి. శ్యామ, పి. కార్తికేయ, ఆర్. రాజి, ఆర్. రేష్మిత, కే. హేమాన్విత, టి. క్రిషిత, వి. రామ మనోహర్ లను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు సునీత ని మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ , కె ఎస్ ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ , డైరెక్టర్ కోటగిరి శ్రావణి , ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు